# జడకుచ్చులు

— జంధ్యాల సరోజ (15)

బడిగంట విని - జీరాడుతున్న పరికిణే పైకి పట్టుకుని పరుగెత్తింది లలిత. అప్పటికే క్లాసులో శశికళా, సత్యవతీ, సుజాత మొదలైన వాళ్ళంతా వచ్చారు. ప్రక్కనే కూర్చున్న సుజాత జడ కుచ్చులు పట్టుకుని చూస్తూ "ఎప్పుడు కొన్నారే యివి?" అంది లలిత.

"నిన్న సాయంత్రం" అంది సుజాత.

"మరి మా బజారుకు రాలేదే" అంది లలిత.

ఇంతలో సావిత్రీ, శకుంతలా వచ్చేరు. వాళ్లూ పెట్టుకున్నారు జడ కుచ్చులు! అందరిలో తనొక్కతేనా జడకుచ్చులు లేనిది! ఎంత బాగున్నాయో!

ఆరోజున లలితకు పాఠమే అర్థం కాలేదు. బడి వదులుతూనే ఇంటికి పరుగెత్తివచ్చి అమ్మతో-"అమ్మా! మా బళ్లో యెందరు జడకుచ్చులు కొన్నారనుకున్నావ్? ఎంత బాగున్నాయని! నా క్కూడా కొనుక్కోవే!" అంది.

"సరేలే, నాన్న రానీ"

"ఎప్పుడు వస్తాడో?"

"ఈ రాత్రికే వస్తారే, అత్తయ్యను పిలుచుకుని"

"నాన్న వస్తూనే తప్పకుండా కొనాలి చూడు."

"సరేలే, భోంచేద్దువుగాని రా" అంది అమ్మ.

లలిత ఆ రోజు నాన్నకోసం ఎదురుచూచి చూచి నిద్రపోయింది. నిద్ర లేచేటప్పటికి నాన్నా, అత్తయ్యా, రాధా, శంకరం కనిపించారు. తను నిద్రపోయిన తరువాత వచ్చారట.

"నాన్న వచ్చాడుకదా, మరి కుచ్చులూ" అంది లలిత అమ్మతో రహస్యంగా.

"ఇప్పుడు కొంటే, ఆ రాధ నాకూ కావాలని యేడుస్తుంది. వాళ్లు వూరికి వెళ్ళిపోయినతరువాత నీ కొక్కదానికే మంచి కుచ్చులు కొందాం. నీకూ ఆ పిల్లకూ కుచ్చులు కొనాలంటే, తక్కువ ఖరీదువి కొనవలసివస్తుంది. ఇద్దరికీ చాలా ఖర్చవుతుందికదూ? వాళ్లు వూరికి పోతూనే నీకు మాంచివి కొందాం! ఏం?" అంది అమ్మ.

అత్తయ్యా వాళ్లెప్పుడు వెళ్ళిపోతారో? రాధ ఒక్కతీ రాకుంటే బాగుండును, అనుకుంది లలిత.

వారం గడిచింది. పదిహేను రోజులు గడిచాయి. అత్తయ్యా వాళ్ళు వెళ్ళిపోలేదు. ఇరవైరోజులకు వాళ్లు వెళ్ళిపోయారు. వాళ్ళను విడిచి రావటానికి పోతున్న నాన్నతో, జడకుచ్చులు తెమ్మని అమ్మ రహస్యంగా చెప్పింది.

"అబ్బే, ఇప్పుడు జడకుచ్చులు ఎవరు పెట్టుకుంటారు? అది ఫ్యాషన్ కాదు." అన్నాడు నాన్న.

"మా క్లాసులో అందరూ పెట్టుకున్నారు. వాళ్ళకు తెలియదేం?" అంది లలిత కోపంగా.

"వాళ్ల మొహం, వాళ్లకేం తెలుసు" అన్నాడు నాన్న నవ్వుతూ.

"ఏమో పిల్ల అంతగా అడుగు




క్రొత్తగా ప్రవేశపెట్టబడినవి

అందము, పటిష్టముగల ఉక్కు కుర్చీలు.

సరసమైన వెలలో కొనుటకు మమ్ము సంప్రదించండి.

వివరములకు నేడే వ్రాయండి :

లల్లారాం అండ్ కో,

వెలగలేటివారి వీధి, : : విజయవాడ - 1.

"క్రొత్త పోరూరు - మారుతీ సినిమా ఎదురుగా".

## ★ జడకుచ్చులు ★

తూంది. వచ్చేటప్పుడు కూజా ఒకటి తీసుకురండి" అంది అమ్మ.

"ఏవో ఒకటి కాదు. నాకు మంచివి కావాలి. లేకుంటే నేను అన్నమే తినను." అంది లలిత బెదిరిస్తూ.

"సరే తెస్తాలే" అని నాన్న వెళ్ళిపోయాడు.

నాన్న ఊరినుండివస్తూనే, నాన్న సంచీలో చూచింది లలిత. ఎక్కడా జడకుచ్చులు లేవు. లలితకు కోపం వచ్చింది. లలితనుచూచి నాన్న అన్నాడు. "జడకుచ్చులు తేవడానికి వీరలేదే"

"ఐతే నేనీరోజు అన్నమే తినను" అని లలిత కోపంగా వెళ్ళి పడుకుంది.

అమ్మా, నాన్న బలవంతంచేసి లలితచేత అన్నం తినిపించారు. "మన పక్కింటాయన ఈరోజు పట్నం పోతాడట. ఆయనతో నేను తెప్పిస్తానులే" అని చెప్పి ఒప్పించాడు నాన్న.

ఆరోజున లలిత క్లాసులో అందరి జడలూ చూచింది. ఒకరిద్దరుతప్ప, ఎవ్వరూ కుచ్చులు పెట్టుకోలేదు. లలిత ఆశ్చర్యంగా సుజాతను అడిగింది: "ఏమే జడకుచ్చులు పెట్టుకోలేదు?"

"నేను కుచ్చులు పెట్టుకోక వారమయింది. మొన్న మా మామ పట్నంనుండి వచ్చి జడకుచ్చులు ఫ్యాషన్ కాదని చెప్పాడు. నన్ను చూచి నవ్వాడు. ఆ రోజునుండీ




రైలు స్టేషన్ —కుమారి ప్రగడ సీతారాణి (5), నెల్లూరు



ఆ ల మం ద

—చిప్పాడ అనసూయ (12), విజయనగరం.

నేను పెట్టుకోడం మానేశాను." అంది సుజాత.

"మరి వాళ్ళంతా యెందుకు పెట్టుకోవటంలేదు?"

"ఏమో, నన్ను చూచేసేమో? మే మందరం తొందరపడి కొనుక్కున్నాం. మూలకు పారేశాం. నీదే మేలు, కొనుక్కోలేదు. మీ అత్తయ్యావాళ్లు చెప్పారేమో, ఫ్యాషన్ కాదని." అని అడిగింది సుజాత.

'ఊ' అని మూలిగింది లలిత ఆలోచిస్తూ.

ఇంటికిపోతూనే అమ్మ పిలిచి - "ఇదుగో నీవ్ జడకుచ్చులు. వీటి కోసం యెన్నాళ్లు యేడ్చావు!" అంది.

"ఇప్పుడెందుకూ జడకుచ్చులు?" అంది లలిత జడకుచ్చులు చూస్తూ.

"అదేమిటే, నిన్నటివరకూ పట్టుపట్టి యిప్పుడు వద్దంటావ్?"

"ఫ్యాషన్ కాదట. మా క్లాసులో యెవరూ పెట్టుకోడంలేదు" అంది లలిత.

"ఫ్యాషన్ కాదే అని నేనా రోజు చెప్తే విన్నావా? తెచ్చిం తర్వాత వద్దంటే ఎలా? పెట్టుకుని తీరవలసిందే" అన్నాడు నాన్న.

"ఊహూ. నేను పెట్టుకోను" అంది లలిత మూలుగుతూ.

"బాగుందే, ఇంతవరకూ కావాలని, యిప్పుడు వద్దని యేడుస్తున్నావా?" అన్నాడు నాన్న.

"ఏం ఫ్యాషనులో, వేలెడంత లేని పిల్లలకూ ఫ్యాషనులేనా?" అంది అమ్మ, ముక్కుపై వేలేసుకుని.

"పెట్టుకోకుంటే మానెగాని, తొడవకు" అన్నాడు నాన్న, లలిత ముహంచూచి నవ్వుతూ.

ఆ ఫ్యాషన్ కాని జడకుచ్చులు చూచి, వాటికోసం తానెంత బాధపడ్డాను అనుకుంది లలిత నవ్వుకుంటూ. ★